# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం 09 ఫిబ్రవరి 2025 | www.balagamtv.com | పేజీలు 4





## జమ్మూకశ్మీర్ లో భారీ అగ్ని ప్రమాదం

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

జమ్మూకశ్మీర్‌గందర్‌బల్ జిల్లాలో శనివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. గందర్‌బల్ జిల్లాలోని సోనామార్గ్ మార్కెట్‌లోని ఓ హోటల్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఆ మంటలు సమీపంలోని 50 దుకాణాలు, రెస్టారెంట్లకు వ్యాపించాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్టు తెలుస్తోంది.

# ఢిల్లీలో బీజేపీ పాగా

- దేశ రాజధానిలో 27 ఏండ్ల తర్వాత అధికారంలోకి కమలం
- బీజేపీకి 48.. ఆప్‌కు 22 సీట్లు
- సున్నాకు పరిమితమైన కాంగ్రెస్
- ఆప్ చీఫ్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా ఓటమి
- స్వల్ప మెజారిటీతో గెలిచిన ప్రస్తుత ఢిల్లీ సీఎం



**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. వరుసగా మూడుసార్లు గెలిచిన ఆవమ్ ద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలు గద్దె దించారు. ఫలితంగా 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై కాషాయజెండా ఎగిరింది. 70 అసెంబ్లీ నియోజకవ ర్గాలున్న ఢిల్లీలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావాల్సిన 36 మ్యాజిక్ ఫిగర్ను సునాయాసంగా దాటింది. మొత్తం 48 సీట్లను సాధించింది. బీజేపీ దెబ్బకు ఆప్ అధినేత అరవింద్ కేజీవాల్ సహా ఆపార్టీ అగ్రనేతలు ఓటమి పాలయ్యారు. ఆఫ్ కంచుకోటలను బీజేపీ అభ్యర్థులు బద్దలుకొ ట్టారు. గత ఎన్నికల్లో 62 సీట్లు గెలిచిన ఆప్ ఈసారి ప్రభావం చూపలే కపోయింది. కేవలం 22 స్థానాలను మాత్రమే గెలుచుకుంది. కాంగ్రెస్ మాత్రం ఈసారీ ఖాతా తెరవలేదు. సుదీర్ఘ కాలం పాటు దేశ రాజధానిలో అధికారం లేకుండా ఉన్న బీజేపీ ఈసారి ప్రణాళిక రూపొందించుకుందిఏ అవకాశాన్నీ వదులు కోరస అభ్యర్థుల ఎంపిక చెస్టర్ నుంచి ప్రచార వ్యూహాలవరవిని బీజేపీ అధిష్టానం పక్కాగా పర్యవేక్షించింది శ్రీశ్రీ పోలీసు వెంచిన పరేశ్ సాహి కింగ్ అభ్యర్థిత్వం కూడా బీజేపీ అధికూలెప్రకటిం ని చెల్లీ అసెంబ్లీ ఎన్నికలో బీజేపీ సరికొత్త చరిత సృష్టించింది.

అసెంబ్లీ ఎన్నికల్లో వెలివడిన ఫలితాలు ఆప్‌ను ఘోరంగా దెబ్బతీశాయి. టాప్–3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి చవిచూశారు. కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఓడిపోయారు. మనీష్ సిసోడియా జంగ్‌పురలో బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో 600 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. షాకుర్ బస్తీలో బీజేపీ అభ్యర్థి కర్నాల్ సింగ్ చేతిలో 19,000 కు పైగా ఓట్ల తేడాతో సత్యేందర్ జైన్ ఓడిపోయారు. ఢిల్లీ సీఎం అతిషి మాత్రం తన సమీప బీజేపీ అభ్యర్థి రమష్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

ఈ సారి ప్రజల కోసం బీజేపీ ఎప్పుడూలేనంతగా హామీల వర్షం కురిపించింది. ఓటర్లను తమ వైపు తిప్పకునేందుకు మేనిఫెస్టోను ప్రకటించింది. పేద కుటుంబాలకు రూ.500 వంట గ్యాస్ పిలకు రూ 21 వేల ఆర్థిక సాయం, అటల్ క్యాంటీన్లతో 5 రూపాయ క బోజనం హామీలతో ఓటర్లను ఆకర్షించింది కేంద్ర బడ్జెట్ ఆదాయ మినహాయింపు ద్వారా ఆకట్టుకుంది.

పార్టీ నాయకులకు కార్యకర్తలకు అధిష్టానం దిశా నిర్దేశం చేసింది. ఎన్నికలకు ముందు కొన్ని నెలల పాటు బూత్ స్థాయిలో జాబితాను బీజేపీ క్షుణ్ణంగా పరిశీలిం చింది. పార్టీ అనుకూల వ్యతిరేక ఓటర్లపై కచ్చితమైన అంచనాకు వచ్చింది తర్వాత వ్యతిరేక ఓటర్లను తమవైపు ఆకర్షించేందు కువారి కోసం అనేక హామీలను ప్రకటిడం ది. గత లోక్సెసభ పన్నికల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేరుతో ఎన్నికల బరిలోకి బీజేపీ దిగింది. మొత్తం 7 లోకసభ స్థానా లను కూడా కైవసం చేసుకుంది అటి జోషి బోనే సీఎం అభ్యర్థిని ప్రకటించకపోయినా ఈసారి కూడా మోడి పేరుతోనే ఢిల్లీ ఎన్నికల బరిలోకి దిగింది. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఢిల్లీలో దేపట్టిన పలు అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ప్రచారంలో బీజేపీ అ్న

### సీఎం రేసులో ఐదుగురు

ఢిల్లీ సీఎం రేసులో ప్రస్తుతం ఐదుగురు నేతలు ఉన్నారు. వారిలో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి మాజీ సీఎం, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, సీఎం ఎంపిక అధిష్టానం చేతిలో ఉందని, బీజేపీ అగ్రనాయకత్వం నిర్ణయించే వ్యక్తి సీఎం అవుతారని ఢిల్లీ బీజేపీ నేతలు చెబుతున్నారు. న్యూఢిల్లీ స్థానంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన తర్వాత మాజీ ఎంపి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ బీజేపీకి ప్రముఖ వ్యక్తిగా మారారు. ఢిల్లీ మాజీ సిఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. ఈ విజయంతో "జెయింట్ కిల్లర్" అనే బిరుదును పర్వేశ్ వర్మ సంపాదించారు. ఎందుకంటే అతను కేజ్రీవాల్ కోటను బద్ధలు కొట్టగలిగాడు.

బీజేపీ సీనియర్ నాయకుడు, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న విజేందర్ గుప్తా కూడా సీఎం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో రోహిణి స్థానం నుంచి విజయం సాధించి, 2025 లో హ్యాట్రిక్ కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఆప్ ఆధిపత్యం ఉన్నప్పటికీ 2015, 2020 ఎన్నికల్లో గెలిచారు. గుప్తా ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా కూడా పనిచేశారు. అతని అనుభవం, చొరవల కారణంగా ఆయన బీజేపీలో కీలక వ్యక్తిగా నిలిచారు.

రాజౌరి గార్డెన్ విధానసభ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా విజయం సాధించబోతున్న మజీందర్ సింగ్ సిర్సా కూడా ఢిల్లీ సీఎం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆప్ నుంచి ఢిల్లీని కైవసం చేసుకున్న తర్వాత బీజేపీ ఇప్పుడు పంజాబ్ పై దృష్టి సారించినందున.. పంజాబ్ మూలాలున్న మజీందర్ సింగ్ సిర్సా ఢిల్లీలో ముఖ్యమంత్రి పదవికి సరైన వ్యక్తి అని బీజేపీ అధిష్టానం భావించే అవకాశం ఉంది.


మిగితా 2వ పేజీలో


## ఢిల్లీ సమగ్రాభివృద్ధికి పాటుపడతాం

- ప్రధాని మోడీ

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎక్స్‌లో స్పందించారు. "బీజేపీకి చారిత్రాత్మక విజయం అందించిన ఢిల్లీ సోదర సోదరీమణులందరికీ అభివందనాలు, శుభాకాంక్షలు. ఎనలేని ఆశీస్సులు, అపారమైన ప్రేమ అందించిన మీకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి ఢిల్లీ సమగ్రాభివృద్ధికి పాటుపడతాం. ఏ ఒక్క అంశాన్ని కూడా విస్మరించకుండా ఢిల్లీ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాం. భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మలిచే కార్యక్రమంలో ఢిల్లీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని హామీ ఇస్తున్నాను. ఇంతటి భారీ ప్రజా తీర్పుకు బీజేపీ కార్యకర్తలే కారణం. నా బీజేపీ కార్యకర్తలు రేయింబవళ్లు తీవ్రంగా శ్రమించి ఈ విజయం అందించడం పట్ల గర్విస్తున్నాను. ఇప్పుడు ఢిల్లీ ప్రజలకు సేవ చేసేందుకు మరింత దృఢంగా అంకితమవుతాం" అని ప్రధాని మోదీ తన ట్వీట్ లో వివరించారు.


## ప్రజల తీర్పును గౌరవిస్తాం

- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని చెప్పారు. ఢిల్లీ ప్రజల హక్కులు,అభివృద్ధి కోసం కాంగ్రెస్ పోరాడుతుం దన్నారు. ఢిల్లీ కాలుష్యం,ధరల పెరుగుదల, అవినీతిపై తమ పోరాటం కొనసాగుందని ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మద్దతుగా నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలో ఆప్,కాంగ్రెస్ విడిగా పోటీచేయడం వల్లే ప్రతిపక్షాల ఓట్లు చీలి బీజేపీ గెలిచిందనే చర్చ కూడా జరుగుతోంది. 11 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ఆధిక్యం కంటే కాంగ్రెస్ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు వచ్చాయి. దీన్ని బట్టి రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఫలితం బీజేపీకి వ్యతిరేకంగా ఉండేదనే వాదన వినిపిస్తోంది.

## నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం : కేజ్రీవాల్



శాసనసభ స్థానంలో అమ్ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఓటమి పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఆయన నాలుగు వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆయన కేవలం రెండు రౌండ్లలో మాత్రమే ప్రత్యర్థిపై పైచేయి సాధించగలిగారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి కేవలం 4,568 ఓట్లు మాత్రమే పొందారు. పర్వేష్‌కు 30,088 ఓట్లు, కేజ్రీవాల్‌కు 25,999 ఓట్లు వచ్చాయి. ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని కేజ్రీవాల్ తెలిపారు. ఇకపై నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని, ప్రజలకు చేరువగా ఉంటామని ఆయన చెప్పారు. రాబోయే బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విద్య, తాగునీరు, విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పనలోఆప్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అన్నారు. అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడానికి వాటిని ఓ మాధ్యమంగా భావించామని కేజ్రీవాల్ ఓ వీడియో సందేశంలో తెలిపారు.

# ఫ్లైఓవర్లపై లోతుగా అధ్యయనం చేయాలి



- మీర్ ఆలం చెరువుపై నిర్మించే బ్రిడ్జిని అత్యంత ప్రముఖ ప్రాంతంగా తీర్చిదిద్దాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పలు ప్రాజెక్టులపై ఉన్నత స్థాయి సమావేశం

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్ నగరంలో మీర్ ఆలం చెరువుపై నిర్మించే బ్రిడ్జిని అత్యంత ప్రముఖ ప్రాంతంగా తీర్చిదిద్దాలని, చిన్నపిల్లలను దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జి చుట్టుపక్కల ప్రాంతాలను ఆకర్షణీయంగా మార్చాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చేపడుతున్న పలు ప్రాజెక్టులపై ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్షించారు.

మీర్ ఆలం చెరువుపై 2.4 కిలోమీటర్ల పొడవైన బ్రిడ్జి నిర్మాణం కోసం మూడు ప్రతిపాదనలను అధికారులు వివరించగా, ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. 90 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేయడంతో పాటు 30 నెలల్లోగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కొత్తగా నిర్మించ తలపెట్టిన ఫ్లైఓవర్లపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ అంశాలపై రెండు రోజుల్లో సమగ్ర సమాచారంతో మరోసారి సమీక్షకు రావాలని చెప్పారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి , మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిధులు ఇవ్వండి



- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం విజ్ఞప్తి

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

రాష్ట్రాన్ని ఆర్థికంగా ఆదుకోండికేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తికేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వివిధ అంశాల్లో రావాల్సిన ఆర్థిక వనరులను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా అంశాలకు సంబంధించి రాసిన లేఖలను ఆమెకు అందజేశారు. వివిధ కార్పొరేషన్ల (ఎస్పీవీ) రుణ పునర్వ్యవస్థీకరణ కోసం ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 4,08,48,54,461 చెల్లింపును వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014, విభాగం 94(2) ప్రకారం, వెనుకబడ్డ జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కోరారు. 2014–15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం – 2014లోని విభాగం 56(2) ప్రకారం రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశంపై ఈ సందర్భంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌పై ప్రజలు కోపంగా ఉన్నారు



- దుర్మార్గమైన పాలన చేయాల్సిన అవసరం కాంగ్రెస్ కు ఏమున్నదో
- కేసీఆర్ తప్పకుండా తిరిగి అధికారంలోకి వస్తారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రజలు కోపంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్ లో జరిగిన సిర్పూర్ కాగజ్ నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై కేటీఆర్ మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రజలు కోపంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు ప్రజల్లోకి వెళ్తే ప్రజలు కొడతారు. ముఖ్యమంత్రి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదు. ప్రజలు తిడుతున్న తిట్లకి రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్ళ ఉంటే ఆత్మహత్య చేసుకునేవారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నరు. ఇంత దుర్మార్గమైన పాలన చేయాల్సిన అవసరం కాంగ్రెస్ కు ఏమున్నదో ఆలోచించుకోవాలి. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటల మనుషులె కానీ చేతల ప్రభుత్వం కాదు అని అర్థమైంది. తెలంగాణ నలుమూలలో కాంగ్రెస్ పార్టీకి తీవ్రంగా వ్యతిరేకత నెలకొని ఉంది. 140 ఎకరాల భూముల కోసం కొడంగల్ లోని ఒక ఊరికి 450 మంది పోలీసులను సీఎం పంపించడం జరిగింది. తెలంగాణలో పేదవాళ్లు బతక వద్దా వాళ్ళ ఇల్లులను దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడుతున్నాడు. మీకు 10 సంవత్సరాల పాటు తెలంగాణలో పేదవాళ్ల గురించి ఆలోచించి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కేసీఆర్ చేసిండు. 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కారం అధికారం లేకుండా అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకుండా 400 కిలోమీటర్లు కేసీఆర్ గారి మీద ప్రేమతో హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతాం. కానీ మీ అందరికీ అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడు. కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్ళీ అధికారంలోకి వస్తారు.

సిర్పూర్ కాగజ్ నగర్ తో నాకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నది. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేసిన.


మిగితా 2వ పేజీలో




## నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

- సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు బహిరంగ లేఖ

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉన్న మల్లన్న సాగర్ రిజర్వాయర్ పెండింగ్ పనులు, నిర్వాసితుల అంశంపై సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు.. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో మల్లన్నసాగర్ నిర్వాసితుల పక్షాన నిరాహార దీక్ష చేసింది రాజకీయమేనా అని లేఖలో హరీష్ రావు ప్రశ్నించారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 90 శాతం పనులు పూర్తిచేశామని.. మిగిలిన 10 శాతం పనులతో పాటు అక్కడక్కడ మిగిలిపోయినవారికి, కోర్టు తీర్పుల ద్వారా పరిహారం రావాల్సిన వారికి వెంటనే చెల్లించాలని హరీష్ డిమాండ్ చేశారు.

"సిద్దిపేట జిల్లాలో నిర్మించిన శ్రీ కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్వాసితులకు అండగా ఉంటానని ఆనాడు మీరు ఏటిగడ్డ కిష్టాపూర్‌లో నిరాహారదీక్ష చేపట్టారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో ఉన్నందున ఆ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మీపై ఉందని.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 90 శాతం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాస కాలనీల నిర్మాణం, ఇంటి స్థలాలు, మౌళిక సౌకర్యాలను కల్పించడం జరిగింది. మిగిలిన 10 శాతం సమస్యలు గత ఏడాది కాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయి. నిరాహార దీక్ష చేసిన మీరు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నిర్వాసితులు మీపైనే ఆశలు పెట్టుకున్నారని.. పెండింగ్ సమస్యల పరిష్కారంతో పాటుగా మరింత మెరుగైన సౌకర్యాలు, మెరుగైన పరిహారాన్ని అందిస్తారని ఎదురుచూస్తున్నారు.అందుకే నిర్వాసితుల తరపున వారి సమస్యలను మీ దృష్టికి తెస్తున్నాను. మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 2013 భూసేకరణ చట్టంతో


మిగితా 2వ పేజీలో



## కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించడం లేదు

- పౌరసరఫరాల శాఖ

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

మీ సేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడం లేదని పౌరసరఫరాల శాఖ తెలిపింది. మీసేవ ద్వారా దరఖాస్తులపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని తేల్చి చెప్పింది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయిస్తున్నామని పేర్కొంది. దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలని మీసేవను కోరామంది. మార్పులు, చేర్పులకు మీసేవ ద్వారా దరఖాస్తులు అందుతున్నాయని పౌరసరఫరాల శాఖ వెల్లడించింది.

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంకొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. గ్రామసభల్లో దరఖాస్తు చేయని వాళ్లంతా మీ సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. దాంతో శనివారం ఉదయం నుంచి ప్రజలు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసేందుకు ప్రయత్నించగా, అక్కడ దరఖాస్తులు స్వీకరించకపోవడంతో గందరగోళం తలెత్తింది.



ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఎన్నికల కమిషన్ నిలిపివేసిందని ప్రచారం జోరుగా సాగింది. కానీ ఎన్నికల కమిషన్ నిలిపివేయలేదని, పౌరసరఫరాల శాఖ కానీ మీసేవ కానీ తమను సంప్రదించలేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మీ సేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడం లేదని పౌరసరఫరాల శాఖ తెలిపింది. మార్పులు, చేర్పుల కోసం మీ సేవ ద్వారా ఇప్పటికే దరఖాస్తులు అందుతున్నాయని చౌహాన్ తెలిపారు.

## లాసెట్, ఇసెట్ షెడ్యూల్ విడుదల

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో న్యాయ విద్యలో ప్రవేశాలకు నిర్వహించే టీజీలాసెట్, పీజీఎల్‌సెట్, లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజిఇసెట్ పరీక్షల షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. లాసెట్, ఇసెట్ నిర్వహణకు శనివారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన ఆయా సెట్ కమిటీ సమావేశాలు నిర్వహించారు. సమావేశం అనంతరం ఆయా సెట్ల షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, ఒయు వైస్ ఛాన్సలర్ మొలుగరం కుమార్, లాసెట్ కన్వీనర్ విజయలక్ష్మి, ఇసెట్ కన్వీనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. లాసెట్, ఇసెట్ ప్రవేశ పరీక్షలను ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతుంది.లాసెట్ పరీక్షకు ఈనెల 25వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసి, మార్చి 1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తు సమర్పణకు ఏప్రిల్ 15 చివరి తేదీ. జూన్ 6వ తేదీన ఉదయం 9.30 నుంచి 11 వరకు, మధ్యాహ్నం 12.30 నుంచి 2 వరకు మూడేళ్ల ఎల్ఎల్‌బి, సాయంత్రం 4 నుంచి 5.30 వరకు ఐదేళ్ల ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష జరుగనున్నది. అలాగే లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజి ఇసెట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. ఈ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్‌ను ఈ నెల 25న విడుదల చేసి, మార్చి 3 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా


మిగితా 2వ పేజీలో

# ఢిల్లీలో బీజేపీ హవా

(మొదటి పేజీ తరువాయి)



బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, దళిత నాయకుడు దుష్యంత్ గౌతమ్ కూడా ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి పోటీలో ఉన్నారు. కరోల్ బాగ్ స్థానంలో ఆప్ తరపున విశేష్ రవికి వ్యతిరేకంగా ఆయన పోటీ చేశారు. ఢిల్లీలో మద్దతు ఉన్న ముఖ్యమంత్రి అభ్యర్థులలో ఆయన ఒకరు.

మోతీ నగర్ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా ఉన్నారు. హరీశ్ ఖురానా 1993 నుండి 1996 వరకు ఢిల్లీ మూడవ ముఖ్యమంత్రిగా పనిచేసిన సీనియర్ బిజెపి నాయకుడు మదన్ లాల్ ఖురానా కుమారుడు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా ఎన్నికల అరంగేట్రం చేస్తున్నారు. ఖురానా బీజేపీ ఢిల్లీ యూనిట్ కార్యదర్శిగా పనిచేశారు. ఆయన ప్రజా సంబంధాల సెల్ మాజీ కన్వీనర్, ఢిల్లీ బీజేపీ ప్రతినిధి.

# కాంగ్రెస్‌పై ప్రజలు కోపంగా ఉన్నారు

(మొదటి పేజీ తరువాయి)

పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబాయి, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించడం జరిగింది. అధికారం కోసం పార్టీలు మారే అవకాశవాదుల గురించి మాట్లాడాల్సిన అవసరం, ఆలోచించాల్సిన అవసరం మనకు లేదు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు. తెలంగాణ సమాజం గురించి తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయి. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో చేరడం జరిగింది. కేసీఆర్ గారితోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు నమ్మారు. 8 మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచినా తెలంగాణకు తెచ్చిందిదక్కింది శూన్యం. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వలేమని కేంద్రం చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీ నోరు మెదపలేదు.

కానీ లోక్ సభలో గులాబీ దండు ఉండుంటే కేంద్రంపై కొట్లాడుతుండే. సిర్పూర్ కాగజ్ నగర్ ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట నాకు అర్థమైంది. ఇదే విషయాన్ని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ గారి దృష్టికి తీసుకెళ్తాను. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలి. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలి. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలి. కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారు. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి" అని అన్నారు.

# నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వాసితులకు 121 గజాల ఇంటి స్థలం, ఒక లక్షా 25 వేల రూపాయలు మాత్రమే అందించాలనే నిబంధన ఉంది. లక్షలాది మంది రైతుల కోసం త్యాగాలు చేసిన నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇవ్వడానికి కేసీఆర్ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని, దేశ చరిత్రలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా మెరుగైన ప్యాకేజీని మల్లన్నసాగర్ నిర్వాసితుల కోసం నాడు ముఖ్యమంత్రి హెూదాలో కేసీఆర్ అమల్లోకి తెచ్చారు.

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ప్రతీ నిర్వాసితుడికి గజ్వేల్ పట్టణ సమీపంలోనే 250 గజాల ఇంటిస్థలం, ఇంటి నిర్మాణానికి 5.04 లక్షల రూపాయలు, 7.50 లక్షల పరిహారం అందజేశాం. 18 ఏళ్ల వయసు నిండిన ప్రతీ ఒక్కరకి రూ.5 లక్షల పరిహారం, 250 గజాల ఇంటి స్థలం కేటాయించడం జరిగింది. వీటితో పాటు పాత ఇండ్ల నిర్మాణ స్ట్రక్చర్‌కు కూడా సరైన లెక్క కట్టించి పరిహారం ఇచ్చాం. ప్యాకేజీతో పాటు నిర్వాసితులకు వారి గ్రామాల పేరిట ఆర్అండ్ఆర్ కాలనీలను నిర్మించి బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగేవరకు దాదాపుగా అన్ని వసతులను దశలవారీగా సమకూర్చడం జరిగింది. ఇందుకోసం రూ.1260 కోట్ల ఖర్చు చేసి నిర్వాసితులకు అత్యంత ప్రాధాన్యతను కల్పించాం. ఈ నిధులతో 90 శాతం పనులను చకచకా పూర్తిచేయడం జరిగింది. మిగితా 10 శాతం పనులతో పాటు కోర్టు కేసుల్లో తీర్పు వచ్చినవారికి.. అక్కడక్కడ ప్యాకేజీ మిస్సయినవారికి పరిహారం అందించాల్సి ఉంది. ప్రభుత్వం మారిన క్రమంలో ఆ మిగితా పనులను పూర్తి చేయలేకపోయాం. ముంపు గ్రామాలకు చెందిన వితంతువులను కూడా కుటుంబంగా పరిగణించి వారికి ప్యాకేజీ ఇవ్వాలని ఇటీవల హైకోర్టు తీర్పు వెల్లడించింది. వెంటనే వితంతువులకు పరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. లక్షలాది ఎకరాలకు సాగునీటితో పాటు హైదరాబాద్ సహా అనేక ప్రాంతాలకు తాగునీటి కష్టాలను తీరుస్తున్న మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణం వెనుక నిర్వాసితుల త్యాగాలు ఉన్నాయి.

# లాసెట్, ఇసెట్ షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఏప్రిల్ 19 వరకు విద్యార్థులు దరఖాస్తులు సమర్పించవచ్చు. మే 12న ఇసెట్ పరీక్ష జరుగనున్నది.

టీజీ లాసెట్ షెడ్యూల్

నోటిఫికేషన్ తేదీ : ఫిబ్రవరి 25

అన్‌లైన్ దరఖాస్తులు : మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు(ఆలస్య రుసుం లేకుండా)

పరీక్ష తేదీ : జూన్ 6

టీజీ ఇసెట్ షెడ్యూల్

నోటిఫికేషన్ విడుదల: ఫిబ్రవరి 25

ఆన్‌లైన్ దరఖాస్తులు : మార్చి 3 నుంచి ఏప్రిల్ 19 వరకు (అలస్య రుసుం లేకుండా)

పరీక్ష : మే 12

# బీజేపీని గెలిపించేది రాహుల్ గాంధీ మాత్రమే: కేటీఆర్

బలగం టీవి, హైదరాబాద్

'దేశంలో ప్రధాని నరేంద్ర మోడీకి, బీజేపీకి ఎవరైన అతిపెద్ద కార్యకర్త ఎవరైనా ఉన్నారు అంటే అది కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే'అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'బీజేపీ అధికారంలోకి వచ్చినందుకు రాహుల్ గాంధీకి చప్పట్లు కొట్టాలి. దేశంలో ఎక్కడైతే కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందో అక్కడా బీజేపీని గెలిపిస్తున్నాడు' అంటూ రాహుల్ గాంధీపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తొలుత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా సెటైరికల్ ట్వీట్ చేశారు.

**కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలింది: హరీశ్ రావు**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలింది అని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు సెటైర్లు వేశారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘం అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన మీకు ఓట్లు పడతాయా? అని హరీశ్ రావు ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

## కారు, లారీ ఢీ..
## వెలుగులోకి అక్రమ బియ్యం సరఫరా

బలగం టీవి, నిర్మల్

బియ్యం లోడ్ తో వెళ్తున్న లారీ ఓ కారును ఢీకొట్టి పోలీసులకు పట్టుబడిన ఘటన భైంసా పట్టణంలోని శివాజీ చౌరస్తాలో చోటుచేసుకుంది. బియ్యం లోడ్ తో భైంసా మీదుగా వెళ్తున్న లారీ పట్టణ కేంద్రంలోని శివాజీ చౌక్ లో యూటర్న్ తీసుకుంటున్న ఓ కారుని యాక్సిడెంట్ చేయగా.. కారు డ్రైవర్ కు నుదుటిపై గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు గాయాలపాలైన కారు డ్రైవర్ ను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు లారీని పట్టుకొని సీజ్ చేసి లారీలో ఉన్న లోడ్ ను పరిశీలించగా పీడీఎస్ బియ్యంగా గుర్తించారు. వెంటనే సంబంధిత డీటీ, సివిల్ సప్లై అధికారులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి జిల్లా సివిల్ సప్లై అధికారి కిరణ్ కుమార్ చేరుకొని పట్టుపడ్డ బియ్యాన్ని పరిశీలించారు. దాదాపు 30టన్నుల పైనే పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. బియ్యం ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్తున్నాయన్న విషయాలు పూర్తి దర్యాప్తులో తేలుతుందని ఏఎస్పీ అవినాష్ కుమార్ పేర్కొన్నారు.

## దినదిన గండంగా తెలంగాణం

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**


బలగం టీవి, హైదరాబాద్

పదేళ్ల ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో ఏడాది కాలంగా ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దినదిన గండంగా తెలంగాణ మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లుని కంపెనీల కోసం అదానీ పరిశ్రమల కోసం.. అన్నదమ్ముల ఆస్తుల పెంపు కోసం.. ఢిల్లీకి మూటల చేరవేత కోసం పేదల భూములు లాక్కుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ కుట్రలను ఎదుర్కొని లాఠీల దెబ్బలు తిని, చేతులకు బేడీలు వేసుకొని, నెలలపాటు చెరసాలల పాలైనా భూములను చెరబట్టడంలో మాత్రం రేవంత్ ప్రభుత్వం పట్టువదలడం లేదని అన్నారు. పట్నంలో పేదల గూళ్లు, ఉపాధి కేంద్రాలు, పాలడబ్బాలు, చెప్పుల దుకాణాలు, పల్లెల్లో పేదల భూములు, గరీబోళ్ల ఇండ్లు, పంటపొలాలు, పచ్చని పైర్లలో రేవంత్ అధికారుల స్వైర విహారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాదేది అణచివేతకు అనర్హం కాదన్నట్టు తెలంగాణలో సాగుతున్న కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని విమర్శించారు. పదేళ్ల ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో ఏడాది కాలంగా ఏం జరుగుతున్నదో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. దినదిన గండంగా తెలంగాణం మారిందని వ్యాఖ్యానించారు. ఎట్లుండె తెలంగాణ ఎట్లాయే అని ఆవేదన వ్యక్తం చేశారు.

## 'మరింతగా కొట్టుకోండి..
## ఒకరిని ఒకరు అంతం చేసుకోండి'

- **ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలపై జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా వినూత్న సెటైర్**

బలగం టీవి, న్యూఢిల్లీ



దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా వినూత్నంగా స్పందించారు.'మరింతగా కొట్టుకోండి.. ఒకరిని ఒకరు అంతం చేసుకోండి' అంటూ మీమ్‌తో ఎగతాళి చేశారు. ఇండియా కూటమిలో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేశాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో అధికారాన్ని ఆప్ కోల్పోవగా, కాంగ్రెస్ ఖాతా తెరువలేకపోయింది. దీంతో ఇండియా బ్లాక్‌కు చెందిన ఎన్సీ నేత, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఢిల్లీలో ఓటమిపై ఎక్స్‌లో స్పందించారు. ఆప్, కాంగ్రెస్‌ను ట్రోల్ చేశారు. 'మీ హృదయానికి నచ్చేంతగా ఫైట్ చేయండి. ఒకరినొకరు అంతం చేసుకోండి' అన్న మీమ్‌ను షేర్ చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌లో విభేదాలు మరింత పెరిగాయి. కూటమికి నేతృత్వం లేకపోవడం, అంతర్గత సమావేశాలు నిర్వహించకపోవడం, సభ్య పార్టీల మధ్య ఐక్యత లేకపోవడాన్ని ఒమర్ అబ్దుల్లా పలుసార్లు బహిరంగంగా విమర్శించారు. 'పార్లమెంటరీ ఎన్నికల కోసం మాత్రమే అయితే దానిని (కూటమిని) ముగించాలి' అని ఇటీవల వ్యాఖ్యానించారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆప్ విడివిడిగా పోటీ చేయడంపై ఈ మేరకు మండిపడ్డారు.

## అలాస్కాలో కూలిన విమానం

- **10 మంది మృతి**

బలగం టీవి, న్యూఢిల్లీ



: పశ్చిమ అలాస్కాలో నోమ్ హబ్ కమ్యూనిటీకి వెళ్తున్న ప్రయాణీకుల విమానం కూలిపోయింది. సముద్రపు మంచు మీద శుక్రవారం దీనిని గుర్తించారు. అందులో ఉన్న 10 మంది మరణించారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై యుఎస్ కోస్ట్ గార్డ్ ప్రతినిధి మైక్ సాలెర్నో మాట్లాడుతూ.. రెస్క్యూ సిబ్బంది విమానం శిథిలాలను గుర్తించి, దర్యాప్తు కోసం ఇద్దరు రెస్క్యూ ఈతగాళ్లను దింపామని తెలిపారు. బెరింగ్ ఎయిర్ సింగిల్-ఇంజిన్ టర్బోప్రాప్ విమానం గురువారం మధ్యాహ్నం తొమ్మిది మంది ప్రయాణికులు మరియు పైలట్‌తో ఉనలక్లీట్ నుండి ప్రయాణిస్తోందని అలాస్కా ప్రజా భద్రతా విభాగం తెలిపింది. సెస్నా కారవాన్ మధ్యాహ్నం 2:37 గంటలకు ఉనలక్లీట్ నుండి బయలుదేరింది. ఒక గంట కంటే తక్కువ సమయంలో అధికారులు దానితో సంబంధాన్ని కోల్పోయారని బెరింగ్ ఎయిర్ ఆపరేషన్స్ డైరెక్టర్ డేవిడ్ ఓల్సన్ తెలిపారు. 17 డిగ్రీల ఉష్ణోగ్రతతో తేలికపాటి మంచు , పొగమంచు ఉందని నేషనల్ వెదర్ సర్వీస్ తెలిపింది.

# రైస్ మిల్ నిర్మాణాన్ని ఆపాలి

**-180 ఎకరాల వరి పంట నష్టపోతున్నామని రైతుల ఆందోళన**

**-రైస్ మిల్ నిర్మాణం నిల్పకపోతే దేనికైనా సిద్ధమన్న రైతులు**



**బలగం టీవీ , ఎల్లారెడ్డిపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని ఓ వ్యక్తి పారాబైల్డ్ రైస్ మిల్లు నిర్మిస్తున్నాడని చుట్టుపక్కల రైతులు రైస్ మిల్ వద్దకు వెళ్లి శుక్రవారం ఆందోళన చేపట్టారు. సమాచారం తెలుసుకున్న జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ వసంతలక్ష్మి, స్థానిక తాసిల్దార్ రామచందర్, ఆర్ఐ సంతోష్ లు రైస్ మిల్ వద్దకు వెళ్లారు. రైస్ మిల్ పరిసర ప్రాంతం పరిశీలించి రైతులతో మాట్లాడే ప్రయత్నం చేయగా వాగ్వాదానికి దిగారు. పారా బైల్డ్ రైస్ మిల్ నిర్మించడం వల్ల అందులో నుంచి వచ్చే దుమ్ము, ధూళితో చుట్టుపక్కల ఉన్న సుమారు 180 ఎకరాల వరి, పత్తి మొదలగు పంటలు దిగుబడిదాకా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత ఆరి సంతోష్ కుమార్ రైతులను సమాధానం ఇచ్చే ప్రయత్నం చేయగా రైతులు ఒకసారిగా ఆర్ఐ సంతోష్ పైకి వాగ్వాదానికి దిగారు.నెల్లరోజులక్రితం భూమి పూజ చేసినప్పటి నుంచి ఇప్పటివరకు నిరంతరం నిర్మాణం పనులు చేపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ వసంతలక్ష్మి రైస్ యజమానిని నిర్మాణం పనులు ఆపాలని హెచ్చరించారు. అలాగే ఇదివరకు ఉన్న రైస్ మిల్ లోనుంచి వరి ధాన్యపు గింజల పొట్టు గాలిలో ఎగిరి రోడ్లపైన పంట వెళ్లి వాహనదారులకు చుట్టుపక్కలను పంట పొలాల్లోకి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,వందమంది రైతులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి...



**-పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలి**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**బలగం టీవీ ,సిరిసిల్ల**

పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు.శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వసతి గృహం ఆవరణను పరిశీలించారు. అక్కడి నుంచి కిచెన్, స్టోర్ రూంకు వెళ్లి సరుకుల నాణ్యత, ఆహార పదార్థాలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులు చదువుతుండగా, వెళ్లి పరిశీలించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తి అయిందని ప్రిన్సిపాల్ ను ఆరా తీశారు. ఇప్పటికే పూర్తి అయిందని, ప్రస్తుతం రివిజన్ చేయిస్తున్నామని కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ థెరిసా తీసుకువెళ్ళారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపేలా సిద్ధం చేయాలని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హాస్టల్ ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కుంభకోణం జరిగిందని ప్రజలు నమ్మారు

**● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**బలగం టీవీ ,హైదరాబాద్**

అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోనే ఢిల్లీ మద్యం కుంభకోణం జరిగిందని ప్రజలు విశ్వసించారని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ చివరకు ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని విమర్శించారు. ప్రభుత్వాలు అవినీతిలో కూరుకుపోతే ప్రజలు ఏం చేస్తారో చెప్పడానికి ఢిల్లీ ఫలితాలే నిదర్శనమని ఆయన అన్నారు. కేజ్రీవాల్, సిసోడియా లాంటి నేతలను ప్రజలు ఓడించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దీనస్థితిని చూస్తుంటే అందరికీ జాలి కలుగుతోందన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి ఇది ఎన్నో ఓటమో లెక్కబెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో వరుసగా మూడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయిందని విమర్శించారు. అసలు కాంగ్రెస్ పార్టీకి గెలవాలనే ఆలోచన ఎప్పుడూ లేదని ఎద్దేవా చేశారు. కేవలం బీజేపీని, మోదీని ఓడించాలనే ఉద్దేశంతోనే వారు పనిచేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరగడం కాదని, విలువలు పాటించాలని హితవు పలికారు. మద్యం కుంభకోణానికి సంబంధించి ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారని, ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉందని ఆయన అన్నారు. ఎన్ని ఉచిత పథకాలు ఇస్తామని చెప్పినప్పటికీ ప్రజలు కేజ్రీవాల్‌ను నమ్మలేదన్నారు. జైలు నుండి పాలన చేసిన కేజ్రీవాల్ డ్రామాలకు ఢిల్లీ ప్రజలు సరైన విధంగా తీర్పు ఇచ్చారన్నారు. ఢిల్లీలో కొన్నేళ్లుగా అభివృద్ధి నిలిచిపోయిందని, బీజేపీ అధికారంలోకి వచ్చినందున ఇక అభివృద్ధి ప్రారంభమవుతుందన్నారు.

## తెలంగాణలోని పాఠశాలలో

# వాటర్ బెల్ కు శ్రీకారం



**రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెళ్ల బడిలో నీటి గంటలు వినిపించే సాంప్రదాయానికి శ్రీకారం**

**అనారోగ్యానికి ఫుల్‌స్టాప్ పెట్టేందుకు వినూత్న కార్యక్రమం**

**స్కూల్‌లో కనీసం 1 లీటర్ తాగాల్సిందే.. వాటర్ బెల్స్ ఏర్పాటు**

**బలగం టీవీ , తంగళ్లపల్లి**

వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యం లో మొట్టమొదటి సారిగా ఒడిశా రాష్ట్ర విద్యాశాఖ అన్ని పాఠశాలలో ఇకపై వాటర్ బెల్ కూడా ఉండా లని ఒడిశా విద్యాశాఖ నిర్ణయించింది, విద్యాశాఖ ఇచ్చిన ఆదేశాల ప్రకారం పాఠశాల సమయములో మూడుసార్లు వాటర్ బెల్ మోగాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా తాజాగా తెలంగాణలో కూడా విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆ స్కూల్ హెడ్ మాస్టర్ సహా స్టాఫ్ అంతా కలిసి పిల్లలకు వాటర్ బెల్ ఉండాలని,ఈ సరికొత్త కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు.రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెళ్ల బడిలో నీటి గంటలు వినిపించే సాంప్ర దాయానికి ఆ స్కూల్ శ్రీకారం చుట్టింది. అనారోగ్య సమస్యలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు తమవంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఉపాధ్యాయులు సాధా రణంగా ఉపాధ్యాయులు వచ్చామా.. పాఠాలు చెప్పామా.. వెళ్లామా అన్నట్టు ఉంటారు. కానీ ఇక్కడ ఉపాధ్యాయులు మాత్రం అలా కాదు విద్యాతో పాటు వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వాటర్ తాగ కపోతే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని తెలుసు. అందుకే అలాంటి సమస్యలకు చెక్ పెట్టేందు కు వాటర్ తాగిస్తున్నారు.పిల్లలు ఇంట్లో కంటే ఎక్కువ సమయం స్కూల్లో గడుపుతుంటారు. అందుకే వారితో ఎక్కువ వాటర్ తాగించాలనే ఉద్దేశంతో స్కూల్లో వాటర్ బెల్ పెట్టారు. ప్రతీ విద్యార్థి ఇంటి నుంచి స్కూలుకి వచ్చి తిరిగి ఇంటికి చేరే వరకు కనీసం 1 లీటర్ నీరు తాగాలని రూల్ పెట్టారు. అందుకు అవసరమైన చొరవ తీసుకుంటూ కార్యాచరణ సిద్ధం చేశారు. ఇందులో భాగంగా రోజుకు రెండు సార్లు వాటర్ బెల్స్ మోగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సమయంలో తరగతి గదుల్లో ఉన్న విద్యార్థు లంతా కూడా పాఠశాల ఆవరణలోకి వచ్చి నీటిని తాగాల్సి ఉంటుంది. వీరితో పాటు స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా నీరు తాగుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గ్రామస్తులు సైతం ఉపాధ్యాయుల్ని కొనియాడుతున్నారు.

# పేద విద్యార్థుల పట్ల ఎందుకు చిన్నచూపు



**● ఎమ్మెల్సీ కవిత**

**బలగం టీవీ ,హైదరాబాద్**

రాష్ట్రంలోని విద్యార్థులకు పీజ్ రీయింబర్స్‌మెంట్, అందేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు నిధులు విడుదల చేయకుండా.. పేదలకు విదేశీ విద్యను దూరం చేస్తున్నా రంటూ ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఎంపికై వివిధ దేశాల్లో చదువుకుంటున్న తెలంగాణకు చెందిన విద్యార్థులతో ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్ లో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు.

దాదాపు 200 మంది విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ హయాంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కాంగ్రెస్ నిర్వీర్యం చేస్తుందన్నారు. పేద విద్యార్థులు విదేశాల్లో చదవాలనేది కేసీఆర్ ఆలోచన అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం ఉద్దేశాన్ని తుంగలో తొక్కిందని ఆరోపించారు. రెండో విడత నిధులను ఎందుకు విడుదల చేయడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులను ప్రభుత్వం ఎందుకు చులకనగా చూస్తున్నదని నిలదీశారు. స్కాలర్ షిప్ అందక అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, దానికోసం వేచి చూస్తున్నారని పేర్కొన్నారు.

పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం ఎందుకు చిన్నచూపు చూస్తోందని నిలదీశారు. స్కాలర్ షిప్ అందక అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, దానికోసం వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. రెండో విడత నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తెలుగు వారియర్స్ ఓటమి



- **మొదటి మ్యాచ్‌లో కర్ణాటక బుల్డోజర్స్‌పై తెలుగు టీం ఓటమి**

**బలగం టీవీ, హైదరాబాద్**

తెలుగు వారియర్స్ సీసీఎల్ సీజన్‌ను ఓటమితో ప్రారంభించింది. శనివారం కర్ణాటక బుల్డోజర్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో తెలుగు వారియర్స్ 46 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. 138 పరుగుల విజయలక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన తెలుగు వారియర్స్‌కు థమన్, సామ్రాట్‌లు మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. అయితే వారిద్దరూ వెనువెంటనే ఔట్ కావడం ఆ తర్వాత వచ్చిన బ్యాట్స్‌మెన్లు ఇలా వచ్చి అలా వెళ్లిపోవడంతో నిర్ణీత 10 ఓవర్‌లలో 9 వికెట్ల నష్టానికి 91 పరుగులు మాత్రమే చేయగలిగింది తెలుగు వారియర్స్. థమన్ 37, సామ్రాట్ 2, సచిన్ 2, అఖిల్ 9, అశ్విన్ బాబు 5, సాంబ 16, ఆదర్శ్ 1, రఘు 7, హరీష్ 5 పరుగులు చేశారు. కర్ణాటక బౌలర్లలో గణేష్ 4, చందన్ 2, అనూప్ 2 వికెట్లు పడగొట్టారు.

టాస్ గెలిచిన తెలుగు వారియర్స్ జట్టు.. ఫీల్డింగ్ ఎంచుకుంది. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో కర్ణాటక బుల్డోజర్స్ జట్టు 113 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన తెలుగు వారియర్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేసింది. దాదాపు 14 పరుగుల వెనుకంజలో ఉంది. అఖిల్ అక్కినేని అత్యధికంగా 51 పరుగులు చేశాడు.

ఇక రెండో ఇన్నింగ్స్‌లో కర్ణాటక బుల్డోజర్స్ దుమ్ముదులిపారు. తొలి ఇన్నింగ్స్‌లో వచ్చిన 14 పరుగులకు తోడు సెకండ్ ఇన్నింగ్స్‌లో నిర్ణీత 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసి మొత్తంగా 137 పరుగుల ఆధిక్యం సాధించింది. దీంతో తెలుగు వారియర్స్‌కు 138 పరుగుల లక్ష్యాన్ని ముందుంచారు. చందన్ 12, మంజునాథ్ 12, సుదీప్ 14, కృష్ణ 16, రాజీవ్ 25, కరణ్ 34 పరుగులు చేశారు. తెలుగు బౌలర్స్‌లో సాంబ, అశ్విన్ బాబు, సామ్రాట్‌లు తలో వికెట్ పడగొట్టారు.

ఇక మరో మ్యాచ్‌లో బెంగాల్ రైనోస్ జట్టు చేతిలో చెన్నై రైనోస్ జట్టు పోరాడి ఓడింది. 100 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన చెన్నై జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 88 పరుగులు మాత్రమే చేసింది. దాంతో ఈ మ్యాచ్‌లో 12 పరుగులు తేడాతో చెన్నై ఓటమి పాలైంది.





## టీమిండియాకు డైమండ్ రింగ్స్

**బలగం టీవీ, హైదరాబాద్**

గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో విజయం సాధించిన టీమ్‌ఇండియా సభ్యులకు తాజాగా బీసీసీఐ ఓ విలువైన బహుమతిని ఇచ్చింది. ఆ జట్టులోని మెంబర్స్‌కు డైమండ్ రింగ్స్‌ను అందించింది. ఇటీవల జరిగిన బీసీసీఐ అవార్డుల వేడుకల్లో ప్లేయర్లకు ప్రత్యేకంగా తయారు చేసిన ఆ ఉంగరాలను అందజేసింది. అలాగే ఆ రింగ్స్ గురించి వివరంగా చెబుతూ గురువారం ఓ స్పెషల్ వీడియోను రిలీజ్ చేసింది. అందులో నీలం, బంగారు వర్ణంతో ఉన్న ఉంగరంపై భాగంలో టీ20 ప్రపంచ ఛాంపియన్ ఇండియా అనే అక్షరాలను పొందుపరిచారు. అంతేకాకుండా ఆ రింగ్‌పై అశోక చక్రం గుర్తు కూడా ఉండటం విశేషం. ఇక ఉంగరానికి అటు ఇటూ ప్లేయర్ల పేర్లతో పాటు వారి జెర్సీ నంబర్లు, టీమ్‌ఇండియా ఎంత తేడాతో ఏ ప్రత్యర్థులపై విజయాన్ని సాధించిందో కూడా రాసుంది.

## నమ్మిన వారే వెన్నుపోటు పొడిచారు.

- **సంగీత దర్శకుడు థమన్**

**బలగం టీవీ, హైదరాబాద్**




సంగీత దర్శకుడు థమన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సినీ కెరీర్‌లో నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని థమన్ తెలిపారు. లైఫ్‌లో ఏదొక టైంలో కొందరిని బాగా నమ్ముతాం. కానీ మోసం చేస్తే తట్టుకోలేం. నా జీవితంలో కూడా అలాంటి సంఘటనలు జరిగాయి అని అన్నారు. నా లైఫ్‌లో చాలామందిని నమ్మాను.. కానీ వాళ్లే నాకు వెన్నుపోటు పొడిచారని తెలిపారు. నాతో మంచిగా నటించి.. నా వెనుక నుంచి గొయ్యిలు తీయడమే కాకుండా.. నా గురించి చెత్తగా మాట్లాడేవారు. ఇలాంటి ఘటనలు నా జీవితంలో చాలా ఉన్నాయి. అన్నింటిని తట్టుకుని మీ ముందు నిలబడ్డాను. నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. నాకు ఒత్తిడి అనిపిస్తే క్రికెట్ ఆడి బెటర్ అవుతాను. చిన్నప్పటి నుంచి నాకో స్పెషల్ టీం ఉండాలి అనుకునేవాడిని సెలబ్రీటి క్రికెట్ లీగ్ వలన ఆ ఆశ కూడా తీరిపోయింది. ప్రస్తుతం నా ఫోకస్ అంతా సినిమాలపైనే ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో ఓజీ చేస్తున్నా. ఇదొక ఆటామ్ బాంబ్ లాంటి మూవీ.. సినిమా చూసి అందరూ తప్పకుండా ఎంజాయ్ చేస్తారంటూ అని థమన్ అన్నారు.




## 'రెట్రో' తెలుగు టీజర్ విడుదల

**బలగం టీవీ, హైదరాబాద్**

తమిళ నటుడు సూర్య, దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు కాంబినేషన్ లో వస్తున్న తాజా చిత్రం రెట్రో. తాజాగా ఈ మూవీ విడుదల తేదీని ప్రకటించిన మేకర్స్... తెలుగు టీజర్‌ను కూడా విడుదల చేశారు. వేసవి కానుకగా మే 1న ఈ సినిమాను విడుదల చేస్తున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. హీరోయిన్ గా పూజా హెగ్డే.. ఇతర కీలక పాత్రల్లో మలయాళ నటుడు జోజు జార్జ్, జయరామ్, కరుణకరణ్ నటించారు. సంతోశ్ నారాయణ్ ఈ మూవీకి సంగీతం అందిస్తున్నారు. సూర్య తన సొంత నిర్మాణ సంస్థ 2డీ బ్యానర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రెట్రో చిత్రాన్ని భారీగా నిర్మించారు.



## రోహిత్ శర్మ త్వరగా ఫామ్‌లోకి రావాలి

- **కపిల్ దేవ్**

**బలగం టీవీ, హైదరాబాద్**

'రోహిత్ త్వరగా ఫామ్ అందుకోవాలని దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ అన్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ వైఫల్యమే టీమిండియాకు సమస్యగా మారిందని చెప్పారు. కెప్టెన్ విఫలమైతే ఆ ప్రభావం జట్టుపై పడుతుందని అభిప్రాయపడ్డాడు. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గురించి మాట్లాడిన కపిల్ దేవ్.. అప్‌కమిగింగ్ ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టుకు కపిల్ దేవ్ బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. మెరుగైన ప్రదర్శన చేసి జట్టును విజేతగా నిలబెట్టాలని ఆకాక్షించారు. 'రోహిత్ శర్మ స్టార్ ఆటగాడు. అతను త్వరగా ఫామ్ అందుకోవాలి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు కూడా గుడ్ లక్. ప్రస్తుతం జట్టు అన్‌సెటిల్‌గా ఉంది, జట్టు సెట్ అవ్వడానికి కాస్త సమయం పడుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నాటికి అంతా సెట్ అయిపోవాలి. దేశమంతా జట్టు మెరుగైన ప్రదర్శన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఇటీవల కాలంలో భారత జట్టు బాగా ఆడుతోంది. కానీ కొన్నిసార్లు జట్టు కుదురుకున్నట్లు అనిపించలేదు. ఎప్పుడైతే కెప్టెన్ విఫలమవుతాడో ఆ ప్రభావం జట్టుపై పడుతోంది. జట్టు సరిగ్గా ఆడకపోతే అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తారు. అయితే, టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత అభిమానులు భారత జట్టుకు బ్రహ్మరథం పట్టారు. అలాంటి సీన్‌ను నా జీవితంలో చూడలేదు. ఆడకపోతే మాత్రం తీవ్రంగా విమర్శిస్తారు. అందుకే ఆటగాళ్లను ఎక్కువగా ప్రశంసించవద్దు. ఎందుకంటే ఆ తర్వాత వచ్చే అంచనాలను ఆటగాళ్లు తట్టుకోలేరు" అని అన్నారు.

## విడాకుల అంశం ఇతరులకు వినోదంగా మారింది

- **నాగచైతన్య**

**బలగం టీవీ, హైదరాబాద్**



సమంతతో తన విడాకుల అంశంపై సినీ నటుడు నాగచైతన్య కీలక విషయాలు తెలిపారు. తమ విడాకుల అంశం ఇతరులకు వినోదంగా మారిందని అసహనం వ్యక్తం చేశారు. తమ విడాకుల అంశంపై ఎన్నో గాసిప్స్ రాశారని తెలిపారు. తన మీద నెగెటివ్ కామెంట్లు చేసేవారు ఇకనైనా వాటిని ఆపేయాలని కోరారు. మీ భవిష్యత్తు గురించి ఆలోచించుకోవాలని హితవు పలికారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ విడాకులు తీసుకోవాలనేది రాత్రికి రాత్రి తీసుకున్న నిర్ణయం కాదని ఆయన చెప్పారు. ఎన్నో రోజులు చర్చించుకున్న తర్వాతే ఇద్దరం విడిపోవాలని నిర్ణయించు కున్నామని తెలిపారు. చాలా రోజులు చర్చించుకున్న తర్వాతే ఇద్దరం విడిపోవాలని నిర్ణయించుకున్నామని చెప్పారు.

ఇక ఈ రోజుల్లో తమ సినిమాలను ప్రమోట్ చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ పీఆర్ లను నియమించుకుంటున్నారని చెప్పారు. తాను పీఆర్ గేమ్ లోకి ఆలస్యంగా వచ్చానని తెలిపారు. సినిమా షూటింగ్ అయిపోయిందా... ఇంటికి వెళ్లామా... మన జీవితం మనం చూసుకున్నామా అన్నట్టుగా తన జీవితం ఉండేదని చెప్పారు. తనకు రాజకీయాలు తెలియవని అన్నారు. నువ్వు ఉన్న రంగంలో రాణించాలంటే కొన్ని పనులు చేయక తప్పదని చెప్పారు. గత రెండేళ్ల నుంచి పీఆర్ యాక్టివిటీ ఎక్కువయిందని తెలిపారు. ప్రతి నెల కనీసం రూ. 3 లక్షలు పెట్టకపోతే ఈ రంగంలో సరైన దారిలో వెళుతున్నట్టు కాదని అన్నారు. సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకునేలా చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కానీ, కొందరు అనవసర, అసత్య ప్రచారాలు చేస్తుంటారని... పక్కనోడిని తొక్కేయాలని చూస్తుంటారని విమర్శించారు. అలా చేయడం తప్పన్నారు.

## తండేల్‌కు మొదటి రోజు రూ.21.27 కోట్లు




**బలగం టీవీ, హైదరాబాద్**

అక్కినేని నాగ చైతన్య హీరోగా సాయి పల్లవి ఫీమేల్ లీడ్ లో పలు వాస్తవ సంఘటనలు ఆధారంగా దర్శకుడు చందూ మొండేటి తెరకెక్కించిన చిత్రం "తండేల్". ఈ సినిమా శుక్రవారం విడుదలై పాజిటీవ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇక ఈ సినిమా మొదటి రోజు కలెక్షన్లను మేకర్స్ అనౌన్స్ చేశారు. డే 1 కి గాను 21.27 కోట్ల గ్రాస్ ని అందుకున్నట్టుగా మేకర్స్ ప్రకటించారు. దీనితో నాగ చైతన్య కెరీర్లో ఇది రికార్డు నెంబర్ గా నిలిచిందని చెప్పాలి.

'తండేల్' విజయం పట్ల హీరో నాగ చైతన్య హర్షం వ్యక్తం చేశారు. చిత్రం విజయోత్సవ వేడుక అనంతరం నాగ చైతన్య మీడియాతో మాట్లాడుతూ, సినిమాను ఆదరించిన తెలుగు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియాలో ఎన్నో సందేశాలు, ఫోన్ కాల్స్ వచ్చాయని అన్నారు. చిత్రం విజయం పట్ల చాలా ఆనందంగా ఉందని, ఇంతటి సానుకూల స్పందన చూసి ఎంతో కాలం అయిందన్నారు. తాను ఇంతకాలం మిస్ అయిన అనుభూతి మళ్లీ తిరిగి వచ్చిందన్నారు. ఫ్యామిలీ ఆడియన్స్ ఇంకా ఎక్కువ మంది థియేటర్లకు వెళ్లి సినిమా చూడాలని ఆయన ఆకాంక్షించారు. కుటుంబ ప్రేక్షకులు ఆదరించే అంశాలు ఈ చిత్రంలో చాలా ఉన్నాయని తెలిపారు. ఫ్యామిలీ ఆడియన్స్ చూస్తే ఈ సినిమాకు మరింత మంచి పేరు వస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు.